News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :36 | ఖమ్మం | శుక్రవారం,మార్చి 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- ఇక్కడి గెలుపే నన్ను సీఎంను చేసింది
- పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ బైపోల్ లోనూ గెలవాలి
- హెూలీలోగా ఏఐసీసీ అభ్యర్థులను ప్రకటిస్తుంది
- మీరే నా బలం.. బలగం.. ప్లాన్డ్ గా ప్రచారం చేయాలి
- మల్కాజ్ గిరి నేతలతో సీఎం రేవంత్ రెడ్డి






## మల్కాజ్ గిరి ఎన్నిక అభ్యర్థిది కాదు..
# ముఖ్యమంత్రిది

**సీకే న్యూస్ హైదరాబాద్ :** మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం ఎన్నిక అభ్యర్థిది కాదని, ముఖ్యమంత్రిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నేతలతో సీఎం సమావేశం నిర్వహించారు. తనను సీఎంను చేసింది మల్కాజ్ గిరి గెలుపేనని గుర్తు చేశారు. అప్పుడు నాయకులు అమ్ముడు పోయినా కార్యకర్తలను భుజాలపై ఎత్తుకొని మోసి తనను ఢిల్లీకి పంపించారని అన్నారు. 2,964 బూత్ లలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేశారని చెప్పారు. కేసీఆర్ పతనం 2019లో మల్కాజ్ గిరి నుంచే మొదలైందని అన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని చెప్పారు. మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా.. కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ తుఫాను వచ్చినా మల్కాజ్ గిరిలో రాలేదని అన్నారు. అందుకే ఈ సారి మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. హెూలీ పండగలోగా కాంగ్రెస్ అధినాయకత్వం అభ్యర్థులను ప్రకటిస్తుందని సీఎం చెప్పారు. ఈ ఎన్నికల్లో కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదని సీఎం భరోసా ఇచ్చారు. నాయకులు కార్యకర్తలే తన బలం.. బలగమని, ప్రణాళికా బద్దంగా ప్రచారం చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకే బస్తీ బాట పట్టాలని అన్నారు. మల్కాజ్ గిరి మోడల్ క్యాంపెయిన్ రాష్ట్రమంతా అనుసరించేలా ఉండాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలోనూ గెలవాలని సూచించారు

## రోజూ సీఎంతో ఉంటే.. సీఎం అయితనా?



ఆశకూ ఓ హద్దు ఉండాలె

నేను బీజేపీతో టచ్ లో ఉన్నానడం కరెక్ట్ కాదు

నేను కాంగ్రెస్ లో జూనియర్ ను కాదు సబ్ జూనియర్

మా ప్రభుత్వంలో నో ఫోన్ ట్యాపింగ్

మేం గేట్లు ఎత్తలేదు.. ఎత్తితే వరద ఆగదు

12 ఎంపీ సీట్లు పక్కాగా గెలుస్తం

మంత్రి పొంగులేటి చిట్ చాట్

**సీకే న్యూస్ హైదరాబాద్ :** 'రోజూ సీఎంతో ఉంటే సీఎంను అవుతానా.. ఆశకూ ఓ హద్దుండాలె.. నేను బీజేపీతో టచ్ లో ఉన్నానంటూ వస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. నేను కాంగ్రెస్ పార్టీలో జూనియర్ ను కాదు.. సబ్ జూనియర్ ను మాత్రమే..' అని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. తాను బీజేపీతో టచ్ లో ఉన్నాననటం సరికాదన్నారు. ఎన్నికల తర్వాత సీఎం అవుతానంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి రోజూ సీఎంతో కనిపిస్తే నంబర్ 2 అంటారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 సీట్లలో విజయం సాధించబోతోందని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితిలో బీఆర్ఎస్

వివరాలు 2లో..

## కేజ్రీవాల్ అరెస్ట్

మద్యం స్కాం కేసులో ఢిల్లీ సీఎంను అదుపులోకి తీసుకున్న ఈడీ




- ఇదే కేసులో కవితను అరెస్టు చేసిన వారంలోనే!
- ఇద్దరినీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించే చాన్స్
- ఇప్పటికే 9 సార్లు సమన్లు.. హాజరుకాని ఢిల్లీ సీఎం
- గురువారం రాత్రి సమన్లతో నేరుగా సీఎం ఇంటికి
- కేజ్రీవాల్, ఆయన భార్య ఫోన్లు, ఐప్యాడ్ స్వాధీనం

వివరాలు 2లో..

## 'వికసిత భారత్' వాట్సాప్ సందేశాలకు బ్రేకులు వేసిన ఎన్నికల సంఘం




- మార్చి 16 నుంచి దేశంలో ఎన్నికల కోడ్ అమలు
- ఫోన్లకు వికసిత భారత్ సందేశాలు వస్తున్నాయంటూ ఈసీకి ఫిర్యాదులు
- కేంద్రానికి నోటీసులు జారీ చేసిన ఎన్నికల సంఘం

వివరాలు 2లో..

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టు స్టే

- 2018లో గ్రూప్-1 నియామకం చేపట్టిన హైకోర్టు
- అక్రమాలు జరిగాయంటూ పిటిషన్లు
- నియామకం రద్దు చేస్తూ మార్చి 13న హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు
- హైకోర్టు విస్తృత ధర్మాసనాన్ని ఆశ్రయించిన ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ
- ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట కల్పించిన విస్తృత ధర్మాసనం

వివరాలు 2లో..



## బీజేపీ మూడో జాబితా..
# చెన్నై సౌత్ నుంచి తమిళి సై

తొమ్మిది మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితా విడుదల

నీలగిరి నుంచి ఎల్ మురుగన్ పోటీ

కన్యాకుమారి నుంచి పోన్ రాధాకృష్ణన్ పోటీ

**సీకే న్యూస్ హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల కోసం తొమ్మిది మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితాను బీజేపీ అధిష్ఠానం గురువారం విడుదల చేసింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, బీజేపీ తమిళనాడు

వివరాలు 2లో..



## తనిఖీల్లో రూ.10 కోట్లకు పైగా పట్టుబడ్డాయి

లోక్ సభ ఎన్నికలపై సమీక్ష సందర్భంగా సీఎస్ శాంతికుమారి



- అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే పని చేశారో అదే స్ఫూర్తితో లోక్ సభ ఎన్నికల్లోనూ పని చేయాలని సూచన
- మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- వివిధ శాఖల ద్వారా తెలంగాణలో పలు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్న సీఎస్ శాంతికుమారి

వివరాలు 2లో..

## మా నేతలను ప్రచారానికి ఎక్కడకూ పంపించలేకపోతున్నాం...
# రైలు టికెట్‌కు కూడా డబ్బుల్లేవ్

- కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై మాట్లాడిన రాహుల్ గాంధీ
- ఎన్నికల సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం చేయలేకపోతున్నామని వెల్లడి
- ఈరోజుల్లో బ్యాంకు ఖాతాలు పని చేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందేనని వ్యాఖ్య

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఎన్నికల ప్రచార సమయంలో మా నేతలను ఎక్కడకూ పంపించలేకపోతున్నాం... విమాన ప్రయాణాలను పక్కన పెట్టాం... కనీసం రైలు టిక్కెట్లు కొనడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై ఆయన మాట్లాడుతూ... తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల

వివరాలు 2లో..



## దేశానికి బీజేపీ మంచిది కాదు..
## ఏపీకి రాజధాని లేకపోవడం బాధాకరం

- దేశాభివృద్ధిలో బీజేపీ పాత్ర శూన్యం అన్న షర్మిల
- దేశాన్ని అంబానీ, అదానీలకు దోచి పెట్టారని విమర్శ
- బీజేపీ మోసం చేస్తున్నా జగన్, చంద్రబాబు మౌనంగా ఉన్నారని మండిపాటు

**సీకే న్యూస్ హైదరాబాద్ :** బీజేపీలో విలువలు దిగజారి పోతున్నాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. మన దేశానికి బీజేపీ పాలన మంచిది కాదని చెప్పారు. దేశంలో బీజేపీ ఉన్మాదాన్ని సృష్టిస్తోందని అన్నారు. మతాలను రెచ్చగొడుతూ, కులల మధ్య చిచ్చు పెడుతూ స్వార్థ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బీజేపీని అధికారంలో నుంచి తొలగించే సమయం

వివరాలు 2లో..



## చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారు కాబట్టే 2019లో ఓడించారు

- 'మహాదోపిడీ' పుస్తకాన్ని రచించిన సీనియర్ జర్నలిస్ట్ విజయబాబు
- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సజ్జల
- రాజకీయం అంటే దోపిడీ అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరించారని విమర్శలు
- దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు అని వెల్లడి

వివరాలు 2లో..



# రోజూ సీఎంతో ఉంటే.. సీఎం అయితనా?

- మొదటి పేజీ తరువాయి

ఒకటి రెండు సీట్లకు మించి గెలవదని చెప్పారు. తాము బీఆర్ఎస్ లీడర్లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నామనే ఆరోపణలో నిజం లేదని, పదేండ్లలో వాళ్లు చేసిన తప్పులు అందరికీ కనిపిస్తున్నాయని అన్నారు.

బిఆరెస్ ఎమ్మెల్యేలు, నేతలు ప్రభుత్వం కూలుతుంది, కూలగొడతం అని చెబుతున్నారని, ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా వచ్చి కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు. తామింకా గేట్లు ఎత్తలేదని, ఎత్తితే వరద ఆగదని అన్నారు. ఇతర పార్టీల నుంచి తమ పార్టీలో చేరాలని అడగడం లేదని, వారికి వారు స్వచ్ఛందంగా వస్తున్నారని మంత్రి చెప్పారు. ఇప్పుడున్న పరస్థితిలో బీఆర్ఎస్ ఒకటి రెండు సీట్లు గెలవడం కూడా కష్టమేనన్నారు. కాంగ్రెస్ సెక్యూలర్ పార్టీ అని ఎంఐఎం తమకు మద్దతు తెలుపుతోందని అన్నారు. గత ప్రభుత్వానికి సంబంధించి మూడు అంశాలపై శ్వేతపత్రం విడుదల చేశామని, నిత్యం అవినీతిపై మాట్లాడటం కరెక్ట్ కాదని అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని చెప్పారు. తాము చెప్పిందే చేస్తున్నామని, గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే.. డిస్టర్బ్ అయిన వ్యవస్థను దారిలో పెడుతున్నామని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రంతో కొట్లాడేందుకు వెనుకాడబోమని అన్నారు.

### ధరణిపై శ్వేతపత్రం

ధరణిలో ఎవరెవరికి భూములు మారాయో మొత్తం ఆధారాలతో శ్వేతపత్రం విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. పదేండ్లుగా ధరణిని రహస్యంగా ఉంచారని, ధరణి కమిటీ నుంచి సలహాలు తీసుకొని ముందుకు సాగుతామని చెప్పారు. తాము ఫోన్లు ట్యాపింగ్ చేయబోమని, ప్రజలు స్వేచ్ఛ కావాలని తమకు అధికారం ఇచ్చారని అన్నారు.

### జర్నలిస్టుల సమస్యలపై..

గత పదేండ్లుగా సమాచారశాఖ మంత్రే లేరని, కాంగ్రెస్ వచ్చాక ఆ పోస్టు వచ్చిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించామని పొంగులేటి చెప్పారు. అన్ని సమస్యలనూ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. మిగతా రాష్ట్రాల్లో మాదిరిగా జర్నలిస్టుల హెల్త్ స్కీం అమలు చేద్దామని అన్నారు.

# తనిఖీల్లో రూ.10 కోట్లకు పైగా పట్టుబడ్డాయి

- మొదటి పేజీ తరువాయి

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వివి ధ చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు నిర్వహించగా రూ.10 కోట్లకు పైగా పట్టుబడ్డాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే పని చేశారో అదే స్ఫూర్తితో లోక్ సభ ఎన్నికల నిర్వహణలోనూ మరింత సమర్థవంతగా పనిచేయా లని సూచించారు. గురువారం సచివాలయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పోలీస్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, అటవీ, రెవెన్యూ, రవాణా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేయాలని... అక్కడ పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా రాష్ట్రంలో ఇప్పటికే చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో పోలీస్ శాఖ ద్వారా 444 చెక్‌పోస్ట్‌లు, 9 అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీలలో రూ.10 కోట్లు పట్టుబడినట్లు తెలిపారు. నగదుతో పాటు లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, బంగారం కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. రవాణా శాఖ ద్వారా ఇరవై నాలుగు గంటలూ పని చేసే 15 చెక్‌పోస్ట్‌లు, 52 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రవాణాశాఖ బృందాలు జరిపిన తనిఖీల్లో రూ.34.31 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 16 అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాటితోపాటు 31 స్ట్రాటెజిక్ పాయింట్లపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి వివిధ వస్తువులను పంచడానికి అవకాశం ఉన్న 25 గోడౌన్లను గుర్తించి... నిఘా ఉంచినట్లు తెలిపారు.

మరో 141 గోదాములు, 912 వివిధ వస్తువుల తయారీ గోదాములపై నిఘా ఉంచినట్లు చెప్పారు.

ఎక్సైజ్ శాఖ ద్వారా 21 అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లు, ఆరు మొబైల్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మద్యం తయారీకి అవకాశం ఉన్న ఎనిమిది జిల్లాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. మద్యం అక్రమ రవాణాకు అవకాశమున్న ఐదు రైలు మార్గాలను గుర్తించి వాటి నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.50 లక్షల విలువైన మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. డిస్టిల్లరీలపై నిఘా ఉంచడంతో పాటు సీసీటీవీల ద్వారా మద్యం సరఫరాను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అటవీ శాఖ ద్వారా కూడా 65 చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామని... ఇందులో 18 అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లు ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళిని పటిష్టంగా అమలు చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారు కాబట్టే 2019లో ఓడించారు

సీనియర్ పాత్రికేయుడు విజయబాబు రచించిన 'మహాదోపిడీ' అనే పుస్తకాన్ని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారు కాబట్టే 2019లో ఓటుతో బుద్ధి చెప్పారని వివరించారు. జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి చంద్రబాబు ఏ విధంగా దోపిడీ సాగించారో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తాడన్న విషయాన్ని 'మహాదోపిడీ' పుస్తకంలో రచయిత విజయబాబు చక్కగా వివరించారని సజ్జల పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులను చంద్రబాబు దోచుకున్న విధానాన్ని కూడా ఈ పుస్తకంలో స్పష్టంగా తెలియజేశారని వివరించారు. రాజకీయం అంటే దోపిడీ అన్నట్టుగా చంద్రబాబు పాలన సాగిందని సజ్జల విమర్శించారు. దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు తప్ప మరొకరు కాదని అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా మళ్లీ అధికారం చేజిక్కించుకోవడంపైనే ఉందని, అందుకోసం పవన్ కల్యాణ్ ను, బీజేపీని వాడుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు అధికారం కోసం చివరి ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.

## మా నేతలను ప్రచారానికి ఎక్కడకూ పంపించలేకపోతున్నాం...

# రైలు టిక్కెట్‌కు కూడా డబ్బుల్లేవ్

- మొదటి పేజీ తరువాయి

సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం కూడా చేయలేకపోతున్నట్లు తెలిపారు. తమ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాల్పడుతున్న నేరపూరిత చర్యకు పాల్పడుతున్నారన్నారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజుల్లో బ్యాంకు ఖాతాలు పని చేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అన్నారు. తాము ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమే అన్నారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయిందన్నారు. ప్రజాస్వామ్యం అనేది ఇప్పుడు అబద్ధంగా మారిందని వ్యాఖ్యానించారు. దేశంలో 20 శాతం మంది ఓటర్లు తమకు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. కానీ తాము రెండు రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్నికల్లో పోరాడకుండా తమ సామర్థ్యాన్ని అడ్డుకుంటు న్నారని ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని వాపోయారు.

# దేశానికి బీజేపీ మంచిది కాదు.. ఏపీకి రాజధాని లేకపోవడం బాధాకరం

- మొదటి పేజీ తరువాయి

ఆసన్నమయిందని చెప్పారు. విజయవాడలో ఇండియా కూటమిలోని పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి జై భారత్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా హాజరయ్యారు. దేశ అభివృద్ధిలో బీజేపీ పాత్ర శూన్యమని షర్మిల అన్నారు. దేశాన్ని అంబానీ, అదానీలకు దోచి పెట్టారని విమర్శించారు. స్థానిక ప్రభుత్వాలు కూడా బీజేపీ మెప్పు కోసం పని చేస్తున్నాయని అన్నారు. ఏపీలో గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకే కట్టబెట్టారని విమర్శించారు. విశాఖ స్టీల్ ను కూడా వీరికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీన విమర్శించే నేతలపై సీబీఐ, ఈడీ, ఐటీ వంటి వాటిని ప్రయోగిస్తున్నారని... ఈ దాడులకు భయపడి బీజేపీపై ఇష్టం లేకపోయినా చాలామంది బీజేపీలో చేరుతున్నారని షర్మిల అన్నారు. చివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా కలుషితం చేశారని విమర్శించారు. ం

ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ చెప్పిందని... ఆ తర్వాత దాన్ని విస్మరించిందని అన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని చెప్పారు. బీజేపీ మోసం చేస్తున్నా జగన్, చంద్రబాబు ఇద్దరూ మౌనం వహించారని విమర్శించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు గడుస్తున్నా... రాజధాని లేకపోవడం బాధాకరమని అన్నారు.ం

## కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థుల్లో సగంమంది కేసీఆర్ తయారు చేసిన నాయకులే

కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులే కరువయ్యారని... ఆ పార్టీకి దిక్కులేక బీఆర్ఎస్ నాయకులనే ఎంపీ అభ్యర్థులుగా పెట్టుకుంటోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలో సగం మంది కేసీఆర్ తయారు చేసిన నాయకులే అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను ఆదరించడం ఖాయమన్నారు. హుజూర్‌నగర్ బీఆర్ఎస్ ఇంఛార్జిగా తానే ఉంటానని తెలిపారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టు స్టే

ఏపీపీఎస్సీ 2018లో నిర్వహించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. మెయిన్స్ రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని పేర్కొంది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ హైకోర్టు విస్తృత ధర్మాసనాన్ని ఆశ్రయించాయి. నేడు విచారణ చేపట్టిన విస్తృత ధర్మాసనం తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది. నాటి గ్రూప్–1 నియామకాల్లో ఉద్యోగాలు పొందినవారు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు యథాతథ స్థితిలో ఉండొచ్చని హైకోర్టు పేర్కొంది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. 2018లో నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ లో మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎన్నడూ లేని విధంగా మెయిన్స్ పరీక్ష పత్రాలను మూడు సార్లు మూల్యాంకనం చేశారని ఆరోపించారు. డిజిటల్ మూల్యాంకనం చేశారని, ఇది నోటిఫికేషన్ కు విరుద్ధమని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఆదేశాలతో రెండు సార్లు మాన్యువల్ గా మూల్యాంకనం చేశారని, ఈ క్రమంలోనే అక్రమాలు జరిగాయని విన్నవించారు. మంగళగిరి హాయ్ లాండ్ లో మూల్యాంకనం చేసినట్టు పిటిషనర్లు ఆధారాలు సమర్పించిన నేపథ్యంలో... 2018 నాటి గ్రూప్–1 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ నెల 13న తీర్పు వెలువరించింది.ం

## బీజేపీ మూడో జాబితా.. చెన్నై సౌత్ నుంచి తమిళి సై

- మొదటి పేజీ తరువాయి

అధ్యక్షుడు అన్నామలై తదితరుల పేర్లు ఉన్నాయి. మూడో జాబితాలో ప్రధానంగా తమిళనాడు నేతల పేర్లను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం కోయంబత్తూర్ నుంచి అన్నామలై, చెన్నై సౌత్ నుంచి తమిళిసై సౌందరరాజన్, నీలగిరి నుంచి ఎల్ మురుగన్ పోటీ చేయనున్నారు. చెన్నై సెంట్రల్ నుంచి వినోజ్ సెల్వం, వేలూరు నుంచి ఏసీ షణ్ముగం, కృష్ణగిరి నుంచి సీ నరసింహన్, పెరంబలూరు నుంచి టీఆర్ పరివేందర్, తూత్తుకుడి నుంచి నైనార్ నాగేంద్రన్, కన్యాకుమారి నుంచి పొన్ రాధాకృష్ణన్ పోటీ చేయనున్నారు.

## 'వికసిత భారత్' వాట్సాప్ సందేశాలకు బ్రేకులు వేసిన ఎన్నికల సంఘం

ప్రధాని నరేంద్ర మోదీ అభిలషిస్తున్న 'వికసిత భారత్' ప్రచారానికి తాత్కాలిక అడ్డుకట్ట పడింది. దేశంలో ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో వాట్సాప్ లో వికసిత భారత్ సందేశాలకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేకులు వేసింది. సోషల్ మీడియాలో వికసిత భారత్ ప్రచారాన్ని ఆపేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖకు నోటీసులు పంపింది. కోడ్ అమల్లో ఉన్న సమయంలో సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం నిబంధనలకు వ్యతిరేకం అని స్పష్టం చేసింది. దేశంలో ఎన్నికల కోడ్ అమ ల్లోకి వచ్చిన తర్వాత కూడా సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్ లో వికసిత భారత్ సందేశాలు వస్తున్నాయని ఈసీకి పెద్ద సంఖ్యలో ఫిర్యాదు లు అందాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈసీ కేంద్రానికి నోటీసులు జారీ చేసింది.

## కేజ్రీవాల్ అరెస్ట్


ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం రాత్రి అరెస్టు చేసింది. ఇదే కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసిన వారం రోజుల్లోనే 'కుట్రదారు'గా పేర్కొన్న కేజ్రీవాల్‌నూ అరెస్టు చేయడం విశేషం. తద్వారా, ఢిల్లీ మద్యం స్కాంలో అరెస్టుల పర్వం క్లైమాక్స్‌కు చేరినట్లయింది. ఈ స్కాంలో రూ.100 కోట్లు చేతులు మారాయని ఆరోపిస్తున్న ఈడీ.. ఈ కుంభకోణంలో పాత్రపై కేజ్రీవాల్‌ను, కవితను ఎదురెదురుగా కూర్చోబెట్టి ప్రశ్నించనున్నట్లు తెలిసింది. నిజానికి, ఢిల్లీ మద్యం స్కాంలో విచారణకు రావాలంటూ ఈడీ ఇప్పటికే తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది. కానీ, ఆయన హాజరు కాలేదు. దాంతో, గురువారం రాత్రి 7.45 గంటల సమయంలో పదోసారి సమన్లతో నేరుగా ఈడీ అధికారులే కేజ్రీవాల్ ఇంటికి చేరుకున్నారు. సోదాలు చేసేందుకు తమ వద్ద వారంట్ ఉందని ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి తెలిపారు. తొలుత కేజ్రీవాల్, ఆయన భార్య మొబైల్ ఫోన్లను, ఐప్యాడ్‌ను స్వాధీనపరుచుకున్నారు. అనంతరం రెండు గంటలపాటు 12 మంది అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఆయనను ఈడీ ఆఫీసుకు తరలించేందుకు ప్రయత్నించగా రావడానికి ఆయన నిరాకరించారు. ఇంట్లోనే ప్రశ్నించాలని ఈడీ అధికారులను ఆయన కోరారు. చివరికి, రాత్రి 9.45 గంటల సమయంలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రత్యేక కోర్టు ముందు శుక్రవారం ఆయనను హాజరు పరుస్తామని, ఆయన కస్టడీకి అనుమతి కోరతామని ఈడీ అధికారులు తెలిపారు. అరెస్టు చేసి తీసుకెళ్లిన తర్వాత గురువారం రాత్రి ఈడీ కార్యాలయంలోనే కేజ్రీవాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. అరెస్టు సమయంలో ఈడీ జాయింట్ డైరెక్టర్ కపిల్ రాజ్ అక్కడే ఉన్నారు. పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 50 కింద కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కాగా, అవినీతి ఆరోపణలతో ఇటీవల అరెస్టైన రెండో ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ నిలిచారు. కొద్ది రోజుల కిందట జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ల్యాండ్ స్కాం కేసులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతేనా.. ఒకప్పుడు అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేసిన కేజ్రీవాల్‌ను ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలతో అరెస్టు చేయడం విశేషం.

### ముందుగా ఊహించి కోర్టుకు వెళ్లినా..

తనను అరెస్టు చేసే అవకాశం ఉందని ముందుగానే ఊహించిన కేజ్రీవాల్ గురువారం ఉదయం ఢిల్లీ హై కోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం స్కాంలో వరుసగా సమన్లు జారీ చేస్తున్న ఈడీ.. తనపై కఠిన చర్యలు తీసుకోకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కానీ, అక్కడ ఆయనకు చుక్కెదురైంది. ఆయన వినతిని హైకోర్టు తిరస్కరించింది. ప్రస్తుత దశలో ఎలాంటి రక్షణ కల్పించలేమని న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ కుమార్ కైత్, జస్టిస్ మనోజ్ మిశ్రల ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 22కు వాయిదా వేసింది. కేజ్రీవాల్ అరెస్టును అడ్డుకోవడానికి ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో గంటల వ్యవధిలోనే ఈడీ రంగంలోకి దిగింది. సెర్చ్ వారంట్‌తో ఆయన నివాసానికి వెళ్లి అరెస్టు చేసింది. దాంతో, కేజ్రీవాల్ అరెస్టు రాజ్యాంగ వ్యతిరేకమంటూ ఆయన తరఫు న్యాయవాదులు గురువారం రాత్రి సుప్రీం కోర్టు తలుపు త ట్టారు. తక్షణమే ఆయనను విడుదల చేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ.అధ్యక్షుడిగా. రమేష్ కు నియామక పత్రం అందించిన


మండల్ ప్రెసిడెంట్





సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్. మార్చ్ 21:చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామంలో నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీనీ చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ గారి అద్వార్యంలో నియమించడం జరిగింది గ్రామ అద్యక్షులుగా బెగరి రమేష్ ఉపాధ్యక్షులుగా గోర్మిల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ చంద్రం యువజన అద్యక్షులు పాలిటి మహిపాల్ సోషల్ మీడియా నర్సింహులు మహిళ అద్యక్షులు వద్యారం ఉమారని కిసాన్ సెల్ గౌరీ దయాకర్ బూత్ లెవెల్ నాగరాజు నిరుడి స్వామి ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ నాయక్ గ్రామ సీనియర్ నాయకులు అల్లి అంజిరెడ్డి మాజీ ఎంపీటీసీ రామస్వామి మాజీ పాక్స్ చైర్మన్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఖమ్మం ఎంపీ సీటు బిజెపి గెలవబోతుంది గల్లా సత్యనారాయణ .



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి బిజెపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటులో పెనుమార్పులు రానున్నాయని భారతీయ జనతా పార్టీకి మంచి వాతావరణం ఏర్పడిందని, కాబట్టి ఖమ్మం పార్లమెంటు సీటును గెలవబోతున్నామని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. మోడీ అభివృద్ధి ఫలాలు గడపగడపకు తీసుకెళ్లబోతున్నామని, ప్రతి ఒక్కరూ మోడీ ని చూసి ఓటు వేయబోతున్నారని, ముఖ్య పార్టీల నుండి అనేకమంది మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు భారతీయ జనతా పార్టీలో కి రాబోతున్నారని వారన్నారు. పార్టీ కార్యకర్తలు ఫిర్ ఏక్ బార్ మోడీ అనే పేరుతో మోడీ ప్రధాని అవ్వడం కోసం నిరంతరం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కల్లూరు మండలం నుండి మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన, పుల్లారావు ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు ,సుదర్శన్ మిశ్రా గారు,జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ , అన్ని మండలాల అధ్యక్షులు పర్సా రాంబాబు ,ఆచంట నాగ స్వామి ,పాలకొల్లు శ్రీనివాస్ , బొర్రా నరసింహారావు ,ఆపతి రామారావు , నాయకులు దొడ్డపనేని కృష్ణయ్య , శ్రీనివాసరావు , ప్రభాకర్ రెడ్డి , చంద్రమోహన్ రెడ్డి ,రఘునాథ రెడ్డి , రహమతుల్లా , షేక్ సుభాని , రాము , పుల్లారావు , ఆనంగి నరసింహారావు చల్లా అప్పి రెడ్డి , వేముల లక్ష్మీనారాయణ ,రాయల రమేష్ , సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి పార్లమెంటు ఎంపీ సీటు. బీసీలకే కేటాయించాలి.

సి కె న్యూస్ వలిగొండ. మండలం ప్రతినిధి బాలరాజు మాస్ 21.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని. వలిగొండ బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఓట్లు వేసేది మేము సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు. బీసీలకు టికెట్ ఇవ్వకుంటే బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.



# అకాల వర్షాలు, వడగళ్ళు పడడంతో పంటలు నష్టం





- పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం కామారెడ్డి జిల్లాలో పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇద్దరు పర్యటించడం జరిగింది అనంతరం వారు బిక్నూర్ మండలం మాసుపల్లి, జంగంపల్లి, దోమకొండా మండలం లింగుపల్లి గ్రామాల్లో పర్యటిస్తూ పంటల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు

రైతులు, కౌలు రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి జూపల్లి అనంతరం ఆయన మాట్లాడుతూ

రైతులు నిరాశ, నిస్పృహలకు లోను కావద్దు పంట నష్టపోయిన ప్రతీ రైతును అన్నివిధాలా ఆదుకుంటాం, అండగా ఉంటామని భుజంతట్టిన మంత్రి జూపల్లి నిరాశకు గురి అయిన రైతులతో మంత్రి మాట్లాడడం జరిగింది వారితో మాట్లాడుతూ నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ, రైతు సోదరుల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారనీ ఆయన అన్నారు

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ10వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది సర్వే పూర్తికాగానే అధికారుల నివేదిక ప్రకారం రైతులకు ఆర్థికసాయం చేస్తామనీ

ఆయన అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదనీ మంత్రి గత ప్రభుత్వం పై మండిపడ్డారు

అన్ని వ్యవస్థలను గత పాలకులు చిన్నాభిన్నం చేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారనీ ఆయన అన్నారు

నెల నెల వడ్డీ కట్టడానికి వేలాది కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొని ఉందనీ ఆయన అన్నారు

రైతులకు నగదు బదిలీ నిధులు నేరుగా ఖాతాలో జమా చేస్తున్నామనీ వారు తెలిపారు

ఇప్పటి వరకు 3.5 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు నగదు బదిలీ చేశాం

4 – 5 ఎకరాలున్న రైతులకు వారం రోజుల్లో నగదు బదిలీ పూర్తి చేస్తమనీ వారు తెలిపారు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో పంటల బీమా పథకం అమలు చేసిందనీ , గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా పథకం ఆమలు చేయలేదు. పంట నష్టానికి కూడా నిధులు ఇవ్వలేదనీ ఆయన మండిపడ్డారు కొత్తగా కొలుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించిందనీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయం సంఘాలన్నీ కలిసి రన్ ఫర్ జీసస్



సీ కే న్యూస్ ప్రతినిధి,వాకాడు సెయింట్ జేమ్స్ లూథెరన్ చర్చిలో 'రన్ ఫర్ జీసస్' సన్నాహ కార్యక్రమంఎన్నికల నియమావలి పై అవగాహన కల్పించిన వాకాడు డిప్యూటీ తహసీల్దార్ సందీప్,ఎస్సై పవన్ కుమార్ కార్యక్రమంలో కలసి వాకాడు, కోట, చిట్టమూరు, మండలాల పాస్టర్లు మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు

రన్ ఫర్ జీసస్' ర్యాలీ లో ఎన్నికల నిబంధనలు పాటించండి :ఎస్సై పవన్ కుమార్, డిటి సందీప్

క్రైస్తవుల ఐకమత్యం చాటె రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలోక్రైస్తవులుపాల్గొన్నాలి అనిఅధ్యక్షులు వేము దినకర్ బాబు చెప్పారుప్రభువు క్రీస్తును శిలువ మరియు పునరుత్థాన సందేశం వివరించడం కోసమే'రన్ ఫర్ జీసస్ ప్రతి సంవత్సరం పవిత్ర గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండేలను పురస్కరించుకొని 'రన్ ఫర్ జీసస్ ర్యాలీ.

మార్చి 30నవాకాడు సెయింట్ జేమ్స్ లూథెరన్ చర్చిలో 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ ప్రారంభం కానుంది

వాకాడు లూథ్రన్ చర్చి నుండి ప్రారంభం వెంకన్నపాలెం మీదుగా కోట గాంధీ బొమ్మ. కోట క్రాస్ రోడ్డు వద్ద ముగింపుఎన్నికల నిబంధనలకు లోబడి 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ

అధికారులకు పూర్తి స్థాయిలోసహకరిస్తాం అధ్యక్షులు వేము దినకర్ బాబు చెప్పారు

మీజూరు మల్లి పునరత్థాను డైన క్రీస్తుకు జయ హో అంటూ స్వాగతం పలుకుతూ అన్ని క్రైస్తవ సంఘాలు, రన్ ఫర్ జీసస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మా ర్చి 30 న శనివారం వేలాది మంది క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు

కోట,వాకాడు,చిట్టమూరు మండలాల పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ చైర్మన్ వేము దినకర్ బాబు వెల్లడించారు.

గురువారం వాకాడు లోని సెయింట్ జేమ్స్ లూథెరన్ చర్చి నందు రన్ ఫర్ జీసస్ ర్యాలీ పై వాకాడు, కోట,చిట్టమూరు మండలాల నుండి పాస్టర్ మరియు సంఘ నాయుకుల తో ఎన్నికల నియామాలి పై అవగాహనకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమం లో వాకాడు డిప్యూటీ తహసీల్దార్ సందీప్, వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ లు పాల్గున్ని ఎన్నికల నియమావలి గురించి వివరించారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీ లో రాజకీయ నాయుకులు పాల్గున్నరాదు, శాంతి యుతం గా ర్యాలీ చేపట్టాలి, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయరాదు అనీ వారు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటాం అనీ వారు సూచించారు. ఈ సందర్భంగా కె వి సి చైర్మన్ అధ్యక్షులు దినకర్ బాబు మాట్లాడుతూ క్రైస్తవు లు ఐకమత్యంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. మార్చి30 శనివారం ఉదయం 6గంటలకు వాకాడు లూథ్రన్ చర్చి నుండి ర్యాలీ ప్రారంభం అయ్యి కోట మండలం లోని వెంకన్నపాలెం మీదుగా కోట గాంధీ బొమ్మ. ఆర్టీసీ కూడలి నుండి కోట క్రాస్ రోడ్డు వద్దకు చేరుకొని ర్యాలీ ముగుస్తుంది అనిఆయన తెలియజేశారు. మానవులపై కరుణ, ప్రేమ కురిపించిన ఏసుక్రీస్తు పాపులకోసం చివరికి శిలువపై ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరకి ఆదర్శప్రాయం కావాలని వేము దినకర్ బాబు తెలిపారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించడం వలన మత సామరస్యానికిఅద్దంపడుతాయన్నారు. మృత్యుంజేయుడైన ఏసుక్రీస్తుకు స్వాగతంపలుకుతూ సంబరాలమధ్యవాకాడుతోపాటు కోట మండలం లో ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తు న్నారని తెలిపారు. పునరుత్థాను డైన ఏసుక్రీస్తును స్తుతిస్తూ కుల, మతాలకు ఆతీతంగా వేలాది మంది రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్నాలి అనీ ఆయన పిలుపునిచ్చారు. కరుణ, క్షమాగుణం క్రీస్తు స్వతం అన్నారు. సంఘాలన్ని సమైక్యంగా కలిసి రన్ ఫర్ జీసస్ ర్యాలీ..

సంఘాలన్ని సమైక్యంగా కలిసి క్రీస్తుకు శిలువ వేయడం, క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా క్రైస్తవ సంఘాలన్ని సమైక్యంగా కలిసి క్రీస్తుకు శిలువ వేయడం, క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా నిర్వహించే 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దినకర్ బాబు తెలిపారు. ఈ రన్‌ను ప్రతి సంవత్సరం పవిత్ర శనివారం నాడు అంటే గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండేల నడుమ.. ప్రభువు క్రీస్తును శిలువ మరియు పునరుత్థాన సందేశం వివరించడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిసున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ ప్రశాంతబాబు. అజయ్. సుమంత్, పాస్టర్ ప్రభాకర్, డేనియల్ చంద్రబాబు, పాల్గొన్నారు.

# వలిగొండ మండలం మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బొలుగుల భాగ్యమ్మ అరూరు గ్రామం ఎన్నిక.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 21. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన బోలుగుల భాగ్యమా బిజెపి పార్టీకి ఆమె సేవ చేసినందుకు అధిష్టానం గుర్తించి వలిగొండ మండలం మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ వలిగొండ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసినారు.

ఆమె మాట్లాడుతూ పార్టీ కోసము అహర్నిశాలు కృషి చేస్తానని పార్టీ బలోపేతము చేసే దిశగా ప్రయాణిస్తానని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కత్తెరలు బహుకరణ చేసిన పల్లివాడ సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్



రామన్నపేట సి కే న్యూస్ ప్రతినిధి మార్చి 21:పల్లివాడ గ్రామంలో కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు కత్తెర్ల బహుకరణ చేసిన సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ %చీూజ% సంస్థ వారు మహిళలకు పల్లివాడ గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క ఈ శిక్షణ గతమూడు నెలలుగా పల్లివాడ గ్రామంలో పూర్తి చేసుకున్న వారికి తమ సొంత డబ్బులతో సహకారంగా ఉంటుందని ప్రతి మహిళ తన సొంత కాళ్ళ మీద నిలబడి వాళ్ల యొక్క సొంత అవసరాల సహకారంగా కుట్టు మిషన్లు %చీూజ%సంస్థ వాళ్ళు అందించడం సందర్భంగా వారికి మా వంతు సహాయంగా కత్తెరలుఅందజేసి వారి కొంత సహకారంగా ఉంటుందని చెప్పి వారికి సహకారాన్ని అందజేయడం జరిగింది తదనంతరం కుట్టుమిషన్ శిక్షణ సభ్యులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ గార్లకు చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %చీూజ% కుట్టు మిషన్ శిక్షణ టీచర్ నవ్య మేడం ,పల్లివాడ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మచ్చగిరి మాజీ వార్డు సభ్యులు బైకానీ నర్మద నరసింహ జనాపాల లక్ష్మణ్ గట్టు నరసింహ కుట్టు మిషన్ శిక్షణ సభ్యులు నాంపల్లి ఉమారాణి కల్లూరి మాధ

# ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంని సన్మానించిన దర్గాయి హరిప్రసాద్





సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 21 :తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పిసిసి ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నాగరి ప్రీతం ని గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు హరిప్రసాద్ గారి ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు పట్టణాల నుండి విచ్చేసిన ఎస్సి విభాగం నాయకులు కార్యకర్తలు గాంధీభవన్ లో జరిగిన అభినందన సభలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ..పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, దళిత వ్యతిరేక విధానాలపై ప్రాణాలకు తెగించి పోరాడి ఎన్నో కష్టాలను నష్టాలను కేసులను అనుభవించి అధిష్టానం ఆదేశం మేరకు శాసనసభ టికెట్ కూడా త్యాగం చేసిన ప్రీతం అన్న కి న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం హర్షనీయమని ప్రితమన్న గారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద దళిత కుటుంబాలలో వెలుగులు చూస్తామని దళిత కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే బాధ్యత ప్రితమన్న తీసుకుంటాడని ప్రితమన్న గారు భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా లో ఉన్న తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం స్వామివారి చిత్రపటం శాలువాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, గోపి శ్రీనివాస్, చిలుకా కిష్టయ్య,మల్లేష్, సోమన్న, ఊదరి శ్రీనివాస్,బింగి శ్రీనివాస్, కుక్క బాల నరసింహ, సన్నాయిల రఘు, ఎనుతుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు అండగా ఉంటాం

- నిజామాబాద్ రైతులతో మంత్రి జూపల్లి
- ధైర్యంగా ఉండండి
- ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇస్తాం
- పంట నష్టాన్ని స్వయంగా పరిశీలించా
- ముఖ్యమంత్రి ప్రతి నిర్ణయం పేదల కోసమే
- రైతు సంక్షేమమే ప్రభుత్వా ధ్యేయం
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం రైతులకు భరోసా కల్పించారు. ఈ మేరకు గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండూరు, పెద్ద వాల్గోట్ గ్రామాల్లో అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను, కల్లం లో తడిసిన ధాన్యాన్ని ఆయన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకుని రైతుల్లో ధైర్యం నింపారు. ప్రకృతి ప్రకోపంతో తల్లడిల్లుతున్న రైతులకు భరోసా ఇవ్వడం కోసం పంట నష్టపోయిన ప్రాంతాలకు వచ్చానని మంత్రి అన్నారు అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మీతోనే ఉన్నది. ఆందోళన వద్దు. అండగా ఉంటం. ధైర్యంగా ఉండండి. అకాల వర్షాలతో నష్టపోయిన పంటలపై అధికారులు సర్వే చేస్తున్నరు. నష్టపోతే ఎకరానికి 10 వేల పరిహారం అందిస్తాం .కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇబ్బందులు ఉండవు. పెద్దన్నగా మిమ్మల్ని ఆదుకుంటరు." అని మంత్రి జూపల్లి మాట్లాడుతూ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరం రైతుల పక్షానే నిలబడుతుందన్నారు. ఉచిత కరెంటు, రైతు భరోసా, పంటల బీమా పథకం, రైతు నేస్తాం లాంటి పథకాలతో రైతుల్లో భరోసా నింపుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు ఇప్పటి వరకు 4,295 కోట్ల రూపాయలను రైతుభరోసా ( రైతుబంధు) పథకం క్రింద రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేశామని, 4 ఎకరాలకు పైన ఉన్న రైతులకు వారం రోజుల్లో నగదు బదిలీ చేస్తామని వెల్లడించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, రైతులకు వచ్చే సబ్సిడీలు, పంటల బీమా లాంటి అనేక పథకాలకు చరమగీతం పాడిందని వెల్లడించారు. పంటల బీమా పథకాన్ని తమ ప్రభుత్వం పునరుద్ధరించిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేశామని వెల్లడించారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు మంత్రి జూపల్లి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 21,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రైతువేదికలో దుమ్ముగూడెం ప్రాజెక్ట్ ఐసిడిఎస్ పిఓ నవ్యశ్రీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు చిరుధాన్యల వల్ల అందె పోషక విలువలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యలను తప్పనిసరిగా స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పిల్లలు అనారోగ్యనికి గురి కాకుండా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి అని తెలియజేసారు. తల్లి పాలలో ఉండే పోషకవిలువలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ సావిత్రి, మణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 21,**చెట్లు భూమి పై ఉన్న అన్ని జీవులకు ఆక్సిజన్ అందిస్తాయి, జీవులు విడుదల చేసిన కార్బన్ డయాక్సైడ్ ను గ్రహిస్తాయి. అదేవిధంగా అడవులు నీటిని, గాలిని శుద్ధిచేస్తాయి. ఔషదాల తయారీకి ఉపయోగపడతాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన మొక్కలను పెంచడం అందరికీ ఆరోగ్యదాయకం. 2013 మార్చి 21 తొలిసారిగా ప్రపంచ అటవీ దినోత్సవం నిర్వహించ బడింది. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని గ్రీన్ భద్రాద్రి, భద్రాచలం వారు అభయాంజనేయ స్వామి పార్కు నందు మొక్కలను నాటారు . ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలనీ, మొక్కలను మనం కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు
ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు బెల్లంకొండ రాంబాబు, కోశాధికారి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు డా. గొళ్ళ భూపతి రావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, డా. కృష్ణ ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారులకు నెమలిని అప్పగించిన నిమ్మరెడ్డి సోదరులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో నిమ్మరెడ్డి సోదరులు అయిన నిమ్మరెడ్డి నర్సిరెడ్డి , నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి వారి పొలాన్ని రోజు వారి లాగే వరిని తిరిగి చూస్తుంటే పొలం నీళ్లలో మునిగి కనిపించిన జాతీయ పక్షి నెమలి ని చూసి నీళ్ల లోంచి తీసి వెంటనే అటవీశాఖ అధికారులకు ఫోన్ లో సమాచారం అందించారు . వెంటనే వచ్చిన అటవీశాఖ అధికారులకు నెమలిని అప్పగించి మానవత్వాన్ని చాటున్నారు . నిమ్మరెడ్డి సోదరులను ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎల్లేష్ అభినందించారు . ఈ కార్యక్రమంలో , నిమ్మరెడ్డి నర్సిరెడ్డి , నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి , మంగ శ్రీనివాస్ , మంటిపెల్లి మచ్చగిరి , సున్నోజు సతీష్ , గుర్రం మల్లేష్ , మేడి శ్రీనివాస్ , దండు సురేష్ , బోలుగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు .

## దివ్యాంగుల ప్యారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలలో గెలుపొందిన తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం బంగారు పేట వాసి



**సీ కే న్యూస్ ప్రతినిధి,**ఈరోజు అనగా 21- 3-2024 . వెంకటగిరి పట్టణవాసి ,, దివ్యాంగులు అయిన గౌరవతన వీరభద్రయ్య కు అరుదైన సత్కారాన్ని నిర్వహించిన వెంకటగిరి కోర్ట్,, ఇంచార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కేజే ప్రకృతి కుమార్ మరియు వెంకటగిరి స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సోమయ్య .ఈనెల17న, విజయనగరంలో జరిగిన దివ్యాంగుల ప్యారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలలో తిరుపతి జిల్లా నుంచి వెంకటగిరి పట్టణ బంగరుపెట వాసి శ్రీ గౌరభత్తిన వీరభద్రయ్య విజేతగా నిలిచి ఎంపికై నారు రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోవు జాతీయ దివ్యాంగుల ప్యారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలో పాల్గొనేందుకు అర్హత పొందిన వీరభద్రయ్యను శాలువా కప్పి సత్కరించారు. ఏపీపీ ప్రకృతి కుమార్ మరియు సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమయ్య గారు .వీరభద్ర య్యా కు తన వంతుఆర్థిక సాయం చేస్తానని ఏపీపీ అన్నారు .వెంకటగిరి అంటేనే క్రీడలకు పుట్టినిల్లు అని ప్రకృతి కుమార్ అన్నారు వెంకటగిరి పిడబ్ల్యుడి సభ్యులు గుర్రాల రమేష్ , తుపాకుల మురళి , బొడిచెర్ల రాజా , పాల్గొన్నారు ...

## దుప్పటి భద్రమ్మ దశదినకర్మలకు హాజరై రేగ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 21,**దుప్పటి భద్రమ్మ దశదినకర్మలకు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ... రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దుప్పటి రమణ అమ్మ భద్రమ్మ ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి దశదిన కర్మలకు హాజరై మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన... రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.
ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణా రెడ్డి, సారపాక టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి , మాజీ ఎంపిటిసి వసంత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యారం వెంకట్ రెడ్డి, యాక్కంటి నరేష్ రెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్యాన్ ప్లే స్కూల్ సాయి నగర్ లింగోజిగూడలో ఘనంగా ప్రారంభించారు



**సికె న్యూస్ ప్రతినిధి :(రాజ్ కుమార్)**ఎల్బీనగర్ నియోజకవర్గం సరూర్నగర్ పరిధిలో లింగోజిగూడ సాయి నగర్లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు సుధీర్ రెడ్డి వ్యాక్యాన్ ప్లే స్కూల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు స్కూల్ యజమాన్యం మధుమతి మాట్లాడుతూ సాయి నగర్ లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అనాధకరమైన ,ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్లే స్కూల్ ప్రారంభించడం జరిగింది అందరూ సద్వినియోగం చేసుకొని మీ పిల్లల భవిష్యత్తుకు బాటలు కావాలని కోరారు మరిన్ని వివరాల కోసం సంప్రదించగలని కోరారు

## వెల్వర్తి మత్స్యశాఖ భవనం దగ్గర విచారణ చేపట్టిన జిల్లా అధికారి రాజారాం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
అవినీతి జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మత్స్య పారిశ్రామిక సహకార అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అవినీతి చేసినట్లు సంఘం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై గ్రామ పరిధిలోని మత్స్య సహకార సంఘం భవన ఆవరణలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షుని పై వచ్చిన ఆరోపణల పైన విచారణ నిర్వహిస్తామని, సంఘము యొక్క లావాదేవీల పుస్తకాలను స్వాధీనపరచుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని, విచారణలో అవినీతి జరిగినట్లు రుజువైతే అవినీతి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి నెల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అలా జరిగితే అవినీతికి ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. విచారణ సందర్భంగా సంఘం సభ్యులు గత పది సంవత్సరాల నుండి సంఘంలో ఎలాంటి లావాదేవీలు చూపించలేదని, సంఘం మాత్రం లక్షల్లో అప్పులు ఉన్నట్లు చూయిస్తూ అవినీతి చేస్తున్నట్లు వివరించారని ఆయన తెలిపారు. విచారణ జరుగుతున్న సమయంలో సంఘం అధ్యక్షులు మరియు సంఘం సభ్యులకు మధ్యన వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగరావు, రవి నాయక్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, కలువల లింగస్వామి, నిమ్మల శేఖర్, గుర్రాల రాములు, చెవ్వ మధు, మారబోయిన పరుశురాం, మారబోయిన అంజయ్య, మారబోయిన జనార్ధన్, చెవ్వ పవన్, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన మల్లేష్, నిమ్మల నవీన్, ముదిరాజు కుల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సివిల్ ఉద్యోగుల కాంట్రాక్టర్ల ఔదార్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 21,**
ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికునికి 16 వేల రూపాయల ఆర్థిక సహాయం తోటి కాంట్రాక్ట్ కార్మికులు క్వింటా బియ్యం వితరణ. రోడ్డు ప్రమాదంలో కాలుకి గాయమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికుడు కుంట రవికి ఏరియా సివిల్ అధికారులు మరియు కాంట్రాక్టర్లు 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటి కాంట్రాక్ట్ కార్మికులు క్వింటా బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజీఎం సివిల్ ధనసిరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, మణుగూరు ఏరియా ఉద్యోగులు అంటేనే ఉత్పత్తి ఉత్పాదకతలో ఇతర ఏరియాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటారని అదేవిధంగా తోటి మనిషి కష్టాల్లో ఉంటే ఆదుకోవాలని తపనతో మేమున్నామంటూ ఆర్థిక సహాయం అందజేస్తారని అదే స్ఫూర్తితో రోడ్డు ప్రమాదంలో మోకాలికి గాయమై చికిత్స పొందుతున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడు కుంటా రవికి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఆయన సివిల్ ఉద్యోగులను కాంట్రాక్టర్లను కాంటాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు, వారి సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు, అదేవిధంగా సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా రక్షణ సూత్రాలు పాటించటం లో వాటిని అమలు చేయడం లో మార్గదర్శకంగా నిలిచిన ఏరియా సింగరేణి రైల్వే రైడింగ్ కాంట్రాక్ట్ కార్మికుల 24 మంది బృందానికి, టీం లీడర్లకు సివిల్ కార్యాలయంలో జ్ఞాపికలను అందజేసి కాంట్రాక్ట్ కార్మికులను ఏజీఎం సివిల్ ధనసిరి వెంకటేశ్వర్లు ఎంతగానో ప్రోత్సహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా జిఎం దుర్గం రామచందర్ ప్రోత్సాహంతో సివిల్ అధికారులు సూపర్వైజర్లు కాంట్రాక్ట్ కార్మికుల సమిష్టి కృషితో మణుగూరు ఏరియా రైల్వే ట్రాక్ మెరుగైన నిర్వహణ తో పాటు పాటు రక్షణ పాటించడంలో కూడా చక్కని పురోగతి సాధించిందని దీనికై శ్రమిస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు, అలాగే ఉత్తమ టీం లీడర్లు ఏ మంగీలాల్, కె రవి లను ప్రత్యేకంగా ప్రశంసించారు, ఇదే స్ఫూర్తితో మణుగూరు ఏరియా రైల్వే ట్రాక్ సైడింగ్ ఉత్తమ నిర్వహణతో పాటు రక్షణలో కూడా ప్రథమ బహుమతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో డి వై సి ఈ రాజేంద్రప్రసాద్, సిద్ధిరాములు ,పాత్రు ఈ ఈ ప్రవీణ్ సూపర్వైజర్స్ నవీన్, భరత్,సుధాకర్, వత్సవాయి రవి వర్మ, దశరథ్,కాంట్రాక్టర్లు, మురుగన్, సుబ్బారెడ్డి కొమరయ్య, గ్యాస్ కృష్ణ, సాయిబాబా మరియు సింగరేణి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు ఏ మంగీలాల్, కుంట రవి,సీనియర్ గ్యాంగ్ సభ్యులు కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కె వీర్రాజు, జి శ్రీనివాస్, కే నాగేశ్వర్ రావు, ఎం సాంబశివరావు ఎం భావ్ సింగ్, ఎస్.కె రజబ్ అలి,వి శంకర్, కే వెంకటనారాయణ, ఎం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## నిర్బంధ పన్నువసూళ్ళు అయితే చేస్తారు. కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా? గూడూరు పట్టణ ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యమా!



పట్టణ ప్రజలకు త్రాగు నీరు అందించకుండా మునిసిపల్ అధికారులు కలాయాపనం చేయడం పై.మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు
పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించిన నాయకులు మీడియాతో మాట్లాడుతూ
గూడూరు పట్టణంలో గత మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిప్రదికన బాగు చేయాల్సి ఉండగా, మీనమేషాలు లెక్కేసుకుంటూ నీటి సరఫరా పునరుద్ధరించడానికి ఇంకా రెండు రోజులు పడుతుంది అని చెప్పడం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుంది.
పట్టణ ప్రజలు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికార పార్టీ నాయకులు కూడా ఉదాసీనంగా వ్యవహరించడంశోచనీయం.
వారం రోజుల నుండి పైపులైన్లు పగిలిపోయి నీటి సరఫరా సరిగా లేక పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడిపోతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం విచారకరం.
నిధులు లేమి తో పైప్ లైన్లు పునరుద్ధరించలేక ఇబ్బందులకు గురవుతున్నామని చర్చించుకోవడం ప్రభుత్వ వైఫల్యం తీవ్రంగా స్పష్టము అవుతుంది.
ఈ మార్చి నెలలో ఆస్తి పన్నులు కొళాయి పన్నులు ఇతర వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి రావాల్సి ఉండగా వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో స్పెషల్ టీం లు ఏర్పాటు చేయించి మైకులు పెట్టి పన్నులు కట్టండి అంటూ ప్రచారం చేస్తూ, ప్రజల వద్ద నుంచి ఒత్తిడి చేసి పన్ను వసూలు చేసే దాంట్లో ఉన్నంత ఉత్సాహం పైపులైన్లు పగిలిపోతే వాటిని బాగు చేసి పట్టణ ప్రజలకు నీరు అంధించాల్సిన దాంట్లో తమ బాధ్యతను విస్మరించడం మునిసిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగామిగిలిపోతుంది.
ఈ పన్ను వసూళ్ల ద్వారా వచ్చే డబ్బులు అంతా ఏం చేస్తున్నారని తెలుగుదేశంపార్టీప్రశ్నిస్తున్నామన్నారు.. రేపటిలోగా నీటి సరఫరాని పునరుద్ధరించి పట్టణ ప్రజలకు నీరు అంధించకపోతే ఎల్లుండి పట్టణ ప్రజలతో కలిసి మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని, కావున వెంటనే మున్సిపల్ అధికారులు నీటి సరఫరాని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,బిల్లు చెంచురామయ్య,జనార్దన్ రెడ్డి,చంద్రమౌళి, ఏసుపాక పెంచలయ్య,కస్తూరి గురవయ్య,సుబ్బయ్య,యువత సునీల్, సందీప్, దయాకర్,వెంకట సాయి, రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 21.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండలం అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఈరోజు నూతన మండల కమిటీ పదాధికారులు ఎన్నిక కావడం జరిగింది మండల బిజెపి ప్రధాన కార్యదర్శులుగా మారోజు అనిల్ కుమార్ , లోడే లింగస్వామి ,ఉపాధ్యక్షులుగా దయ్యాల వెంకటేష్, డోగిపర్తి సంతోష్, గంగాదారి దయాకర్, వేల్పుల కొమరెల్లి, రుద్రపల్లి మచ్చ గిరి ,రావుల పద్మా రెడ్డి, కార్యదర్శులుగా మైసోల్ల చిన్న మత్స్యగిరి బైరు మల్లేశం, మందుల నాగరాజు ,చిలకమర్రి లావణ్య, కొండపర్తి రాజేష్, గంగాపురం నరేష్ ,కోశాధికారిగా అప్పిశెట్టి సంతోష్, బీజేవైఎం మండల అధ్యక్షులుగా మందాడి రంజిత్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా చిన్నం అంజమ్మ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బొలుగుల భాగ్యమ్మ ,ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా వెలిమినేటి వెంకటేశం ,కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొత్త రామచంద్రం, దళిత మోర్చా అధ్యక్షులుగా పల్లెర్ల నరసింహ,మండల సోషల్ మీడియా కన్వీనర్ గా రాస శ్రీశైలంలను నియమించడం జరిగింది వారందరికీ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %జచీ% రెడ్డి ,పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,%దీజీవీ% జిల్లా సెక్రటరీ రేగూరి అమరేందర్ ,కనతల అశోక్ రెడ్డి, శీలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, కందుల తానేష గౌడ్ మంద నరసింహ, బందారపు రాములు బుంగమట్ల మహేష్,దంతూరి అరుణ్ ,ఎర్రబోలు జంగయ్య, బర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## బసవమ్మకు నివాళులర్పించిన మల్లికార్జున్ రావు, జోసెఫ్

**ఖమ్మం / తల్లాడ మార్చి 21,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**
తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బసవమ్మ(70) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసఫ్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో స్థానికులు ఉన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

### ఎస్పీ రోహిత్ రాజు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 21,**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ రోహిత్ రాజుతో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి కూడా పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల్లో అక్రమంగా నగదు మద్యం సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను,10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మధ్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.
ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ,జంగారెడ్డిగూడెం డిఎస్పీ మరియు పోలవరం డిఎస్పీ మరియు సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ కాంస్య విగ్రహ సాధన దీక్ష దినోత్సవ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టి, డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేయాలని గత పాలక పక్షాలు ఏకగ్రీవ తీర్మానం చేస్తే,ఆనాటి బి.యస్.ఆర్.ప్రభుత్వం స్వార్థ పూరితంగా గత పాలపక్షాల జి.ఓ.ను పక్కన పెట్టి,అక్కడ అంబేద్కర్ విగ్రహం కాదు, తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని హుకుం జారీ చేసిన సందర్భంలో, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, మా ఆత్మగౌరవానికి ప్రతీక,భారతదేశ నిర్మాత,ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని కచ్చితంగా అక్కడే నిర్మిచేటట్లు పోరాడతామని ప్రతిజ్ఞ బూని,ఎన్ని బెదిరింపులు వచ్చిన లెక్కజేయకుండా, బహుజనుల ఆత్మగౌరవం కోసం,మోదుగు.జోగారావు, వేల్పుల.నరసింహారావు, సిద్దేల.రవి కలిసి “డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిరాహార దీక్ష సాధన కమిటీ” గా ఏర్పడి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిరాహార దీక్షకు పదిమందిగా కూర్చున్న విగ్రహ సాధన కమిటీ సభ్యులకు, మద్దతుగా పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా, కులసంఘాల నాయకులు, బహుజన సంఘాల నాయకులు,అన్ని కార్మిక సంఘాల నాయకులు ,అన్ని మహిళా సంఘాల నాయకులు,అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి, నిరాహార దీక్షకు మద్దతు తెలిపి, పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అందొాలన చేయగా,ఆనాటి బి.యస్. ఆర్.పాలపక్షం దిగి వచ్చి డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముందుకు వచ్చి ప్రకటన చేసినాయి. డా.బి. ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి ఈ రోజుకు రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించి,ఘనంగా వేడుకలు నిర్వహించిన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిరాహార దీక్ష సాధన కమిటీ.ఈ సందర్భంగా కాంస్య విగ్రహ సాధన కమిటీ చైర్మన్ మోదుగు.జోగారావు మాట్లాడుతూ ఆరోజు సహకరించిన అన్ని పార్టీ నాయకులకు,అన్ని వర్గాల ప్రజలకు,ప్రతి ఒక్కరికీ పేరు,పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో విగ్రహ సాధన కమిటీ సభ్యులు మోదుగు.జోగారావు, వేల్పుల. నరసింహారావు, సిద్దేల. రవి మరియు కాశిమల్ల. రమేష్,బిరియా. భీమ్ రాజ్, పోతురాజు.నాగరాజు, మిరియాల.కిరణ్,మందా. దేవేందర్,కాకటి.సందీప్, సిల్వ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలి..

- కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 21,** పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు పర్యావరణ రక్షణ మన బాధ్యత అని, ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుంటే వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉండి మన మందరం ఆరోగ్యంగా జీవిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న కుమారి విద్యార్థులకు సూచించారు.
గురువారం నాడు ప్రపంచ అటవీ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బాలురు మెట్టగూడెం మణుగూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్లు అనేవి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రిస్తాయని, వాతావరణం కలుషితమైనప్పుడు దానిలోని చెడుని గ్రహించి మనకు ప్రాణవాయువును అందిస్తాయని, అటువంటి చెట్లను నరకకుండా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తమ ఇంటిలో గాని, కళాశాలలో గాని, పొలం గట్లలో గాని, ఖాళీ ఉన్న ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటి ముఖ్యంగా ప్రజలకు పనికి వచ్చేవి పండ్లకు సంబంధించిన మొక్కలు నాటి వాటి సంరక్షణను చూసుకుంటే అవి పెద్ద పెరిగి రుచికరమైన పండ్లను అందిస్తాయని ,మీరు ఉన్నా లేకపోయినా మీరు నాటిన మొక్క పెద్దదై నప్పుడు మిమ్మల్ని తప్పకుండా ప్రజలు స్మరించు కుంటారని ఆమె అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ప్రజలకు మంచి మంచి సలహాలు సూచనలు ఇస్తూ తప్పకుండా మొక్కలు నాటించి వాటి బాధ్యతను చేపట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు మిట్ట గూడెం నుంచి కళ్యాణ పురం వరకు ర్యాలీ నిర్వహించి అడవుల యొక్క విశిష్టతను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లను నాటి వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కళాశాల బొటాని విభాగం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురువారం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం చూపించిన పార్లమెంట్ అభ్యర్థి ని ఖమ్మం జిల్లా నుండి ముఖ్యం గా సత్తుపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున మనందరం కలిసి కట్టుగా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి అని చేరుకుపల్లి గ్రామస్తులను మరియు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను కోరుతున్నాను .
దయానంద మాట్లాడుతూ గెలిచిన 3 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలు ప్రవేశపెట్టింది అని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుంది అని గ్రామాల్లో అన్ని సమస్యలు పూర్తి స్థాయిలో జిల్లా మంత్రివర్యులు సహకారం తో పూర్తి చేసి అభివృద్ధి చేసి చూపిస్తాం అని తెలంగాణ రాష్ట్రం0 లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో, తరువాత జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించాలి అని కోరుకుంటున్న అని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలు కు దిశా నిర్దేశం చేసినారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 13000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కృషి యూత్ క్లబ్



**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)మార్చి 21:**
అడ్డగూడూరు మండల పరిధిలోని డి రేపాక గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సూరారం ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచేందగా వారి పరిస్థితి తెలుసుకుని వారి కుటుంబానికి కృషి యూత్ క్లబ్ తరుపున కమిటీ సభ్యులు 13వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కృషి యూత్ క్లబ్ సభ్యులను రేపాక గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు ఉపాధ్యక్షులు గొలుసుల నరేష్ కోశాధికారి మొల్కాపురి ప్రశాంత్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు జక్కంపూడి క్రిష్ణమూర్తిని పరామర్శించిన తల్లాడ మండల నాయకులు



**ఖమ్మం / తల్లాడ మార్చి 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి క్రి ష్ణమూర్తి గారు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఉన్నారు.గురువారం బిల్లుపాడు క్రిష్ణ మూర్తి గారి నివాసం కు తల్లాడ మండల నాయకులు వెళ్లి పరామర్శించినరు.త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు,నాయకులు మారెళ్ల. లక్ష్మన్ రావు,ఎక్కిరాల. సుదర్శన్, శీలం. ముత్తా రెడ్డి,పగడాల. నాగార్జున రెడ్డి, ఉప్పెర్ల రామారావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా. వెంకటేశ్వర్లు, టీడీపీ మండల నాయకులు రావూరి. రవిప్రసాద్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, వేముల గోవిందు, మొక్క క్రిష్ణార్జున్,పోతురాజు. క్రిష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం గూడూరులో నూతనంగా ప్రారంభించిన బిజెపి కార్యాలయం లో బిజెపి టిడిపి జనసేన ఈ మూడు పార్టీల పరిచయ సమావేశం



**సీకే న్యూస్ ప్రతినిధి :**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ లక్ష్యం ఈ దిశలో ప్రతి ఒక్క బీజేపీ, టిడిపి ,జనసేన ,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అధికార వైసిపి పాలనను వ్యతిరేకిస్తూ ఎన్డీఏ కూటమి విజయం సాధించే దిశలోపోరాటం చేయాలని కోరుకుంటున్నాము
ఈరోజు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలో నూతనంగా ప్రారంభం చేసిన బిజెపి కార్యాలయంలో బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పాశం సునీల్ కుమార్ తో పై మూడు పార్టీ నాయకుల పరిచయ సమావేశ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దలు బిజెపి జాతీయ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప , నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి , కోటా రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు , గూడూరు టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణమ నాయుడు , బిజెపి యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్ , కో కన్వీనర్ నరేంద్ర , రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మరియు అన్ని మండలాల బిజెపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు సీనియర్ నేతలు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు
గూడూరు నియోజకవర్గము తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు , కొండూరు వెంకటేశ్వర రాజు , రవీందర్ రెడ్డి , జనసేన నాయకులు చంద్రశేఖర్ , చంద్రనీల్ తదితరులు పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ గారి తో కలిసి బిజెపి నాయకులు, జనసేన నాయకులు, టిడిపి నాయకులు ప్రతి ఒక్కరు సునీల్ కుమార్ గెలుపు కోసం చేయవలసిన కార్యాచరణ గురించి, అన్ని మండలాల్లో ఉన్న పై మూడు పార్టీల నాయకులతో కలిసి సమన్వయంగా చేసుకోవలసిన కార్యక్రమాల గురించి చర్చించుకొన్నారు.

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ని సన్మానించిన చౌటుప్పల్ మండల కాంగ్రెస్ నాయకులు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) మార్చి21:**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగరిగారి ప్రీతం ని గురువారం చౌటుప్పల్ మండల కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు గాంధీభవన్ లో జరిగిన అభినందన సభలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, దళిత వ్యతిరేక విధానాలపై ప్రాణాలకు తెగించి పోరాడి ఎన్నో కష్టాలను నష్టాలను కేసులను అనుభవించి అధిష్టానం ఆదేశం మేరకు శాసనసభ టికెట్ కూడా త్యాగం చేసిన ప్రితమన్నకి న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం హర్షనీయమని ప్రితమన్న నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద దళిత కుటుంబాలలో వెలుగులు చూస్తామని దళిత కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే బాధ్యత ప్రితమన్న తీసుకుంటాడని ప్రితమన్న భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు ఊదరి నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొజ్జ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తనిఖీల కోసం జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు

- **స్వాధీనం చేసుకున్న నగదు విడుదల చేసేందుకు కమిటీకి అధికారం**
- **ఆధారాలు లేకుండా దొరికిన నగదు సీజ్ చేస్తాం: హనుమంతు కే.జెండగే, జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి**

**సి కే న్యూస్ (సంపత్ ) మార్చ్ 21:** ఎన్నికల నిబంధనల మేరకు వాహన తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వచ్చినందున జిల్లాలో పోలీసు ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీములు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న 50 వేల రూపాయలు మించి నగదు ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న నగదు వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదుల దరఖాస్తులను జిల్లా కలక్టరేటు కార్యాలయం రెండవ ఫ్లోర్ లోని 28 వ రూమ్ నెంబరులో ఉన్న కమిటీ కన్వీనర్,జనరల్ మేనేజరు జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేయడం
జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని అత్యవసర వైద్యం కళాశాల ఫీజులు వ్యాపారం వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్లేవారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకునేందుకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీనెన్స్ కమిటీ కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డిని 9848156183 నంబరు చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.



# భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా కంతుల శంకర్...





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 21 :**భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా కంతుల శంకర్ ను నియమిస్తూ గురువారం బిజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ తమ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ... తమ మీద విశ్వాసం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ..భారతీయ జనతా పార్టీ సిద్దాంతం,ఆదర్శలకు అంకితమై నీతి, నిజాయితీ,నిబద్ధత,క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని సహచర కార్యకర్తలు, పార్టీ యువమోర్చా కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటానని ,మన ప్రాంతంలో జరుగుతున్న యువత మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించటానికి కృషి చేస్తానని తెలిపారు.



## కౌన్సిలర్ చాంద్ పాషా జన్మదిన వేడుకలలో సండ్ర వెంకట వీరయ్య.



**సి కి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక ఎన్టీఆర్ కాలనీ వార్డు కౌన్సిలర్ షేక్ చాంద్ పాషా జన్మదిన సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి చాంద్ పాషాకు శుభాకాంక్షలు తెలిపారు.

## మొబైల్ ఫోన్ మిస్సింగ్ ఫిర్యాదు పై సకాలంలో స్పందించిన ప్రకాశం పోలీస్.





**సి కె న్యూస్ ఒంగోలు మండల ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**మొబైల్ ఫోన్ మిస్సింగ్ ఫిర్యాదు పై సకాలంలో స్పందించి, అతి తక్కువ వ్యవధిలో టెక్నికల్ టీమ్ సహాయంతో ట్రేస్ చేసి బాధితులకు అప్పగించిన ప్రకాశం పోలీసులు .
ప్రజలు వ్యక్తిగత పనులలో ఉండి మొబైల్ ఫోన్ ను వివిధ ప్రాంతాల్లో మర్చిపోవడం లేదా ఇతర కారణాల వల్ల వారి యొక్క మొబైల్ ఫోను పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇవ్వడానికి కొన్ని ఇబ్బందులు పడేవారని, దాని కారణంగా కొంత మంది ప్రజలు ఫోను పోగొట్టుకొని ఆర్థికంగా నష్టపోతున్నారనే భావనతో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి, ఐ.పి.యస్. ప్రత్యేకంగా ఒక కార్యాచరణ రూపొందించి, ఫిర్యాదుకు సంబందించిన ప్రొఫార్మాను తయారు చేసినారు.ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిసిన అటువంటి ఫిర్యాదులను పోలీసులు తక్షణమే స్వీకరించి చేధించేందుకు వీలుగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇకపై ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫారం ఫిల్ చేసి రిసెప్షన్ కౌంటర్ లో ఇవ్వాలి అని. ప్రతిగా ఆ ఫిర్యాదుదారునికి ఫిర్యాదు స్వీకరించినట్లుగా రసీదు ఇవ్వబడుతుంది. అనంతరం పోలీసులు ఆ ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ఆ వివరాలను %ఞ ఎశీతీవ% టీంకు పంపడం జరుగుతుంది. %ఞ ఎశీతీవ% లో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్లికేషన్స్ ద్వార ఎప్పటికప్పుడు మొబైల్ ఫోనును ట్రేస్ చెయ్యడం జరుగుతుంది. దీని ద్వారా భాదితులకు వారి ఫోన్ తిరిగి లభించడం జరుగుతుంది అని, ప్రకాశం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి ముందుంటుంది అని జిల్లా ఎస్పీ అన్నారు.

# ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం...

- **గడప గడపకూ గ్యారెంటీ**
- **ఆపదలో అండగా ఉంటాం**
- **ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని... ఆపదలోనూ
తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, అరెకోడు తండా, అరెకొడు, అరెంపుల, బారుగుడెం, గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత



కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కర్లపూడి భద్రకాళి , ఏటుకూరి సుధాకర్, మెండె వెంకటేష్ యాదవ్, ముత్యం కృష్ణ రావు, నల్లపునేని కౌశిక్, అంజయ్య, గురు నారాయణ తదితరులు ఉన్నారు.

# కవి జాలాది మోహన్ కు సన్మానం.





**సి కె న్యూస్ ఒంగోలు మండల ప్రతినిధి (గోగులమూడి రవికుమార్)** ఈరోజు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఒంగోలు, సమగ్ర శిక్ష అభియాన్ సమావేశమందిరంలో కవితాగోష్టి జరిగింది ప్రకాశం జిల్లా స్వీప్ విభాగంఅధికారి %ఎ నా% జ్యోతి ఒంగోలు మండల విద్యాధికారి తిరుపతి కిషోర్ బాబు, జానుడి డైరెక్టర్ నూకతోటి రవికుమార్ ఈ కవితగోష్టికి నాయకత్వం వాహించి ప్రజా స్వామ్యంలో ఎన్నికల గొప్పతనం ఓటు యొక్క ప్రాధాన్యత గురించి మాట్లాడారు అనంతరం కవులు ఓటుయొక్క ప్రాధాన్యత గురించి కవితా గానం చేసారు ప్రముఖ కవి, ఉపాధ్యాయులు జాలాది మోహన్ ప్రజాస్వామ్యం లో ఓటు యొక్క ప్రాధాన్యత గురించి కవితా గానం చేసారు అనంతరం కవి జాలాది మోహన్ కు మరియు ఇతర కవులకు నిర్వాహకులు సన్మానం చేసారు ఈంకా కవులు ఎజ్రా శాస్త్రి, దర్శాసి చిరంజీవి, మొగిలి దేవప్రసాద్, రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి-రాయపాటి జగదీశ్



**సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )** ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ కమిషన్ ముఖేష్ కుమార్ మీనాన్ని రాయపాటి జగదీష్ స్థానిక వెలగపూడి సచివాలయంలో కలసి రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా జరగాలని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసే వాళ్ళకి రక్షణ కల్పించాలని గతంలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పోటీ చేసినప్పుడు కావాలని నామినేషన్లు తిరస్కరించారని ఈసారి ఎలక్షన్లో స్వతంత్రం అభ్యర్థిగా పోటీ చేసే వాళ్ళకి స్క్రూట్నీ లో నామినేషన్లకి పోకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే భారత రాజ్యాంగం ప్రకారం ప్రతిపౌరుడు పోటీ చేసే హక్కు ఉందని ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ తిరస్కరించకూడదని నామినేషన్ ప్రక్రియలు దగ్గర లాయర్లను పెట్టి ప్రతి ఒక్కరు పోటీ చేసే విధంగా సహకరించాలని డబ్బు మద్యం ఓటుకు నోటుకు పంచుతున్న వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని ప్రలోభాలకు గురిచేసే రాజకీయ పార్టీల మీద చర్యలు తీసుకోవాలని స్వచ్ఛందంగా ప్రతి పౌరులందరూ ఓటు హక్కు వినియోగించే విధంగా చూడాలని రాయపాటి జగదీష్ కోరడం జరిగింది ఎలక్షన్ కమిషన్ మీరు ఇచ్చిన వినతిపత్రం తీసుకొని దాని ప్రకారం కచ్చితంగా పాటిస్తామని అని అన్నారు ఈ కార్యక్రమంలో రాయపాటి జగదీష్ మరియు తాళ్లూరి గణేష్ అరుణ్ శ్రీకృష్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# నాయకునిగా కాకుండా సంఘా కాపరిగా మీ వెంటే ఉంటా



- అందరినీ కలుపుకుపోతూ నిస్వార్ధంగా పనిచేస్తా
- మత్స్య సహకార సంఘ అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 20:** మఠంపల్లి మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో ఆఫీస్ బేరర్ ల ఎన్నిక సహకార సంఘ భవన్లో ఉదయం 9 గంటలకు జిల్లా సహకార అధికారి వి అశోక్ కుమార్ అసిస్టెంట్ రిజిస్టర్ వారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు కర్నే సైదమ్మ, బుద్ధి సక్కుబాయమ్మ,తవిడ బోయిన నాగేశ్వరరావు, చింతల లక్ష్మీనారాయణ చింతల వీరబాబు, చాగంటి నరసింహారావు, తుంగం వీరయ్య, తగడబోయిన వీరయ్య, తవిడ బోయిన కృష్ణ లు హాజరు కాగా 1,అధ్యక్ష పదవికి తవిడబోయిన నాగేశ్వరరావు నామినేషన్ వేయగా చింతల లక్ష్మీనారాయణ అట్టి పేరును ప్రతిపాదించగా చాగంటి నరసింహారావు బలపరిచారు. 2, ఉపాధ్యక్షులు పదవి కొరకు తుంగం వీరయ్య నామినేషన్ వేయగా తవిడ బోయిన కృష్ణ ప్రతిపాదించగా చింతల వీరబాబు బలపరిచారు. 3, కార్యదర్శి పదవికి చింతల వీరబాబు నామినేషన్ వేయగా తవిడ బోయిన వీరయ్య ప్రతిపాదించగా శ్రీమతి బుద్ధి సక్కు బాయమ్మ బలపరిచారు. వీరు ముగ్గురి పదవులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా సభ్యుల అభిప్రాయం మేరకు సహాయ కార్యదర్శిగా చింతల లక్ష్మీనారాయణ కోశాధికారిగా తగడబోయిన కృష్ణ, డైరెక్టర్లుగా శ్రీమతి కర్నే సైదమ్మ, బుద్ధి సక్కుబాయమ్మ, చాగంటి నరసింహారావు, తగడబోయిన వీరయ్య లు ఎన్నిక కాబడ్డారు. వెంటనే ఎన్నికల అధికారి అశోక్ ఆధ్వర్యంలో సహకార భవన్లో వారిచేత ప్రమాణస్వీకారం చేయించి వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ముదిరాజ్ సంఘ పెద్దలు మాజీ అధ్యక్షులు కంటు లక్ష్మయ్య పాలకవర్గ సభ్యులను వేదిక మీదికి ఆహ్వానించి వారి యొక్క స్థానాల్లో కూర్చోబెట్టి కుల సంఘం మరియు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో కంటు లక్ష్మయ్య చింతల గురవయ్య కర్నే వెంకటేశ్వర్లు పులుసు శ్రీను చింతల సత్యం వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ఎన్నిక మునుపెన్నడూ జరగనీ విధంగా యువత ముందుకు వచ్చి స్నేహపూర్వకంగా ఎన్నికలు జరిగినా అందరూ సమిష్టిగా ఏకాభిప్రాయంతో సోదరుభావంగా మనస్పార్ధాలు లేకుండా మరల ఒక్కటి అయ్యి పెద్దల సూచనల మేరకు పాలకవర్గంగా ఏర్పడడం శుభప్రదమని పాలకవర్గం వారు అందరినీ కలుపుకు పోతూ సంఘం అభివృద్ధిని ముందంజలో నడిపిస్తూ నిబద్ధతగా నిస్వార్ధంగా పనిచేస్తు సంఘానికి ముదిరాజ్ కులానికి నూతన పాలకవర్గం మంచి పేరు తీసుకురావాలని వీరి యొక్క పనిలో మా సహాయ సహకారాలు ఉంటాయని తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కుల సంఘ పెద్దలు మరియు డైరెక్టర్లకు మహిళలకు యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ నేను నాయకునిగా కాకుండా సంఘ కాపరిగా మీ వెంటే ఉంటానని అందరినీ కలుపుకుపోతూ నిస్వార్ధంగా పనిచేస్తానని సంఘం అభివృద్ధిలో భాగస్వామ్య మౌతు వ్యక్తిగత స్వార్ధానికి వెళ్లకుండా అందరి సలహా సూచనలు అభిప్రాయాల మేరకు పని చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి,నలబోతుల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరావును సంతోషపరుస్తూ ఆయనకు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ కమిటీ నేడు అనగా 20-3-2024 నుండి 19- 3- 2029 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పాలకవర్గ సభ్యులు స్వీట్లు పంచి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# బార్ అసోసియేషన్ అధ్యకులుగా సాముల రాంరెడ్డి

**ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 20:** న్యాయవాదుల బార్ అసోసియేషన్ కు నిర్వహించ తలపెట్టిన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, ఒట్టికూటి అంజయ్యలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పదవులకు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ,మిగిలినందున బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. అధ్యక్షులుగా సాముల రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శిగా గుగులోతు వెంకటేష్ నాయక్, కోశాధికారిగా బానోతు సురేష్ కుమార్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, గొట్టే ప్రశాంత్, రామినేని వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు రాఘవరావు, అంజయ్య లు ప్రకటించారు. కాగా సహాయ కార్యదర్శి పదవికి నలుగురు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ వారందరూ తమ, తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడంతో అట్టి పదవిని ఖాళీగా ఉంచినట్లు వారు వివరించారు. కాగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# చేయుత నందిస్తే ఇంటర్నేషనల్ కు అడుతా: యామలపల్లి సహజ

- అపన్నాహస్తం కోసం ఎదురుచూపులు



**ఖమ్మం, సికె న్యూస్ మార్చి 21:** చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి... పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్ నే కెరీర్ గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్ లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మం కు చెందిన యామలపల్లి సహజ.

తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్- సుప్రియలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్ కు మార్చారు. సహజ పదో తరగతి వరకు హైదరాబాద్ లోని విజ్ఞాన్ స్కూల్లో, ఇంటర్ సిద్దార్థ జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వ స్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వంద శాతం స్కాలర్ షిప్ తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది, టెక్సాస్ లోని సామ్ హూస్టెన్ స్టేట్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్ లో డిగ్రీని పూర్తి చేశారు. సహజలో టెన్నిస్ పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని, పూర్తి స్థాయిలో తన కుమార్తె కెరీర్ పై దృష్టి పెట్టారు.

డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్ పై పూర్తి దృష్టి పెట్టారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణ కు ఖర్చు భరించలేక వేయి రూపాయల ఫీజుతో, యూ ట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు.

2021 సంవత్సరంలో ప్రపంచ ర్యాంకింగులో 1300 స్థానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణ లో రాటుదేలి, తన ర్యాంకింగును మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్ 2, తెలంగాణా ర్యాంకింగులో నెంబర్ 1 గా వున్నారు.

టెన్నిస్ కెరీర్ లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్ గా 18వ ర్యాంక్, ఐటిఏ/ఎన్ సిఏఏ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్ గా చరిత్రలో నిలిచారు.

ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్స్ (2021-2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచ స్థాయి పోటీలకు భారత్/తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు.

టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ. శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30 లక్షలు ఖర్చు అగుతుంది. మధ్య తరగతికి చెందిన సహజ లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా వుంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఇబ్బంది వల్లే, ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజ లో ఉంది. స్పాన్సర్లు ముందుకు వచ్చి, సహజ కు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఐ

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డాక్టర్ రవీందర్ నాయక్



**సికె న్యూస్ :** రాష్ట్ర ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఖమ్మం జిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్మ్యూనైజేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ కీటక జానిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయ కుష్ఠ నివారణ కార్యక్రమం, అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాల పై రివ్యూ చేసారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలు పరచాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో సీ సెక్షన్ ఆపరేషన్ లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ లు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, డి.ఐ.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డి.ఎల్.ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశీనాథ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ నీలోహన మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అంగన్వాడీ సెంటర్ కు కుర్చీలను బహుకరించిన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్,



**ఘనంగా సన్మానించిన అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీమతి ఉమా మరియు స్టాఫ్**

**పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక ప్రజలు...**

**సికె న్యూస్ :** వివరాల్లోకి వెళ్ళితే, ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, గొర్రెల పాడు తండా పరిధిలో చాంప్లా తండాలోని అంగన్వాడీ సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమములో గత వారంలో సందర్శించి పోస్టిక ఆహారంపై అవగాహన కలిపించడానికి హాజరైన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ స్థానిక అంగన్వాడీ సెంటర్లో గర్భిణీ స్త్రీలు క్రింద కూర్చోని ఉండగా గమనించి, అక్కడి అవసరతను గురించి స్థానిక అంగన్వాడీ టీచర్ తో మాట్లాడి చైర్స్ కు విరాళం అందించారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీమతి ఉమా ఈ రోజు చాంప్లా తండాలోని అంగన్వాడీ సెంటర్ ను దర్శించి స్థానిక అంగన్వాడీ సెంటర్ కు చైర్స్ అందించినందుకు ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ గారిని అభినందిస్తూ, శాలువతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ చేస్తున్న సామాజిక సేవల్ని గుర్తు చేస్తూ వారు కలిగి ఉన్నా సామాజిక స్పృహను బట్టి ఉమా గారు ప్రశంసించారు. ఇదే క్రమంలో అక్కడికి విచ్చేసిన గొర్రెలపాడు తండా మరియు చాంప్లా తండా నాయకులు సామాన్యులు పలువురు డాక్టర్ పీటర్ నాయక్ ని ప్రశంసలతో ముంచేత్తారు..

ఈ నేపథ్యంలో అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీమతి ఉమా గారు మాట్లాడుతూ పోషణ పక్షం కార్యక్రమాన్ని గురించి ప్రజలకు అర్థమైయేల వివరించారు. మరియు చాంప్లా తండాలోని అంగన్వాడీ సెంటర్లో తలపెట్టిన కార్యక్రమానికి విచ్చేసిన పలువురుని బట్టి అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. పోస్టికాహారం గురించి స్థానిక ప్రజల్లో చైతన్యం రావాలంటే ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పోస్టికాహారం గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని ఉమా గారు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ గారు, అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీమతి ఉమా గారు, స్థానిక అంగన్వాడీ టీచర్ బానోతు కవిత, అంగన్వాడీ టీచర్ శామాల, బానోతు శ్రీనివాస్ రావు, లకావత్ నాగేశ్వరావు, లకావత్ జాన్, తేజావత్ కిషన్ నాయక్, తేజావత్ వెంకటేష్ నాయక్, తేజావత్ మంజ్యా నాయక్, లకావత్ మట్యా నాయక్, తేజావత్ పాప నాయక్, భూక్యా ఫకీరా నాయక్, భూక్యా బిక్ష్యం నాయక్,

మాజీ సర్పంచ్ గుగులోతు బాబు నాయక్, బానోతు నాగులు నాయక్, బానోతు రాగు నాయక్, తేజవత్ పోస్టు శ్రీను నాయక్, బానోతు రవి నాయక్, బానోతు శంకర్ నాయక్, మరియు దారావత్ లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి: అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**ఖమ్మం, మార్చి 21:** లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రోఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు, డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురలీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం జనార్ధన్




**21 గురువారం సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ):** జనం కోసం జనార్ధన్ కార్యక్రమం ఈరోజు ఒంగోలు నగరంలోని 16వ డివిజన్(అగ్రహారం ) నందు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు,డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు,క్లస్టర్ ఇంచార్జి బండారు మదన్,16వ డివిజన్ ఉంగరాల రవణయ్య, గోలగమూడి వెంకటేశ్వర్లు, రాపూరి శ్రీను, మాదాసు చంద్ర, కడియం ఏకా%శీ%బరం, మలగా రమేష్, జనసేన టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# కొత్త ఏడాదిలో కొడతాం అంటోన్న భామలు!



నిక్కీ తంబోలి గుండెల్లో మంటను అమర్చింది

కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి భామా మణులంతా అడుగు పెట్టడానికి రెడీ అవుతున్నారు. ముందొస్తు వేడుకలు గ్రాండ్ గా ప్లాన్ చేసుకుంటున్నారు. అంతే వేగంగా భవిష్యత్ ఇలా ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నారు. అంతే కాన్ఫిడెంట్ గానూ కనిపిస్తున్నారు. యువ నాయికలు శ్రీలీల...మీనాక్షి చౌదరి.. అనుపమ పరమేశ్వరన్.. శ్రద్ధా శ్రీనాధ్ లాంటి భామలు కొత్త ఏడాదిలో సక్సెస్ కోసం ఎదురు చూస్తున్నారు. ఏడాది ఆరంభంలోనే ఆ భామా మణుల చిత్రాలు రిలీజ్ కి రెడీ అవుతుండటంతో అందరిలోనూ ఒకటే ఉత్కంఠ కనిపిస్తుంది. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో %--%గుంటూరు కారం%--% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో మహేష్ కి జోడీగా శ్రీలీల..మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా సినిమా రిలీజ్ అవుతుంది. శ్రీలీల..మీనాక్షి ఇద్దరు విజయం కోసం ఎదురు చూస్తున్నారు. సాలిడ్ సక్సెస్ ఒకటి అవసరం అంటూ ఇద్దరు ఎంతో నమ్మకంగా ఉన్నారు. మహేష్ కం గురూజీ సినిమా కావడంతో ఇన్ని హొప్స్ పెట్టుకున్నారు. ఈ సినిమా విజయంతో టాలీవుడ్ లో రేంజ్ మారుతుందని ఆశిస్తున్నారు. ఇక అనుపమ మాస్ రాజా రవితేజ నటిస్తోన్న %--%ఈగిల్%--% లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇది సంక్రాంతికి రిలీజ్ అవుతుంది. %--%కార్తికేయ-2%--% తర్వాత అమ్మడికి సరైన సక్సెస్ పడలేదు. దీంతో ఈసినిమాతో విజయం దక్కాలని ఆశిస్తుంది. మరోవైపు రవితేజ ప్లాప్ ల పరంపర అంతే ఆందోళనకి గురి చేస్తుంది. ఇక శ్రద్ధా శ్రీనాధ్ కి రెండు...మూడేళ్ల గ్యాప్ తర్వాత తెలుగు సినిమా చేసే అవకాశం వచ్చింది. అదే సైంధవ్. ఇందులో అమ్మడు వెంకటేష్ కి జోడీగా నటిస్తోంది. ఇంకా కొంత మందిహీరోయిన్లు ఉన్నా! శ్రద్ధా పాత్రకి వెయిట్ కనిపిస్తోంది. అలాగే సినిమాపై మంచి అంచనాలున్నాయి. వెంకీ తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో హిట్ అందుకుంటే? పాన్ ఇండియాలో ఫేమస్ అయినట్లేనని శ్రద్ధా భావిస్తోంది. పొంగల్ రిలీజ్ నేపథ్యంలో సక్సెస్ కోసం ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తోంది.







రష్మిక మందన ఆకట్టుకునే లుక్స్

# డేటింగ్ ఈయనతో కాదు ఆయనతో.. టైమొస్తే చెబుతా



భారతదేశంలో అత్యంత ప్రతిభావంతులైన నటీమణులలో కంగనా రనౌత్ ఒకరు. ఇటీవల వరుస చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విఫలమైనా కానీ నటిగా క్షణం తీరిక లేకుండా బిజీగా ఉంది. గత ఏడాది విడుదలైన చంద్రముఖి 2 ఆశించిన ఫలితం అందుకోలేదు. చివరి విడుదలైన తేజస్ ఫలితం నిరాశపరిచింది. తదుపరి %--%ఎమర్జెన్సీ%--%లో నటిస్తోంది. ఇందులో కంగనమాజీ భారత ప్రధాని ఇందిర పాత్రను పోషిస్తోంది. మరోవైపు క్వీన్ కంగన కొత్త డేటింగ్ గురించి మీడియాలో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇటీవల సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ లాయిక్ చాపోయిక్స్‌తో డేటింగ్ చేస్తోందంటూ ప్రచారం సాగింది. ఆ ఇద్దరూ చేతులు పట్టుకుని సెలూన్ నుండి నిష్క్రమించడాన్ని చూశాక ఈ ప్రచారం తెరపైకొచ్చింది. ఇటీవల అయోధ్య పవిత్రోత్సవం సందర్భంగా కంగనా అనేక మంది ప్రముఖులతో కలిసి కనిపించింది. వారిలో ఒకరు వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టి. పిట్టితో కంగన ఫోటో కూడా వైరల్ అయ్యింది. ఇంతలోనే ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని పుకార్లు వచ్చాయి. ఈ వార్తలను ప్రచారం చేసినందుకు కంగనా ఇప్పుడు మీడియా పోర్టల్స్‌పై విరుచుకుపడింది. %----%మీడియాకు నా వినయపూర్వకమైన అభ్యర్థన.. దయచేసి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దు. నిశాంత్ పిట్టి జీ సంతోషంగా వివాహం చేసుకున్నారు. నేను మరొకరితో డేటింగ్ చేస్తున్నాను.. సరైన సమయం కోసం వేచి ఉండండి. దయచేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి%----% అని కంగనా సోషల్ మీడియాలో క్లారిటీనిచ్చింది. ఎవరైనా ఒక యువతిని ప్రతిరోజూ కొత్త వ్యక్తికి లింక్ చేయడం మంచిది కాదు.. వారు కలిసి ఫోటోలు దిగినంత మాత్రాన ఇలాంటి ప్రచారం చేయకండి.. అని కంగన సూచించింది.